భార్యతో గొడవ.. భర్త ఆత్మహత్య

బంజారాహిల్స్, ఏప్రిల్ 26 : భార్యతో జరిగిన గొడవతో మనస్తాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎన్‌బీటీనగర్‌లో నివాసం ఉంటున్న డేరంగుల చిరంజీవి(35)కి భార్య వసంతతో పాటు ఇద్దరు పిల్లలు న్నారు. రోజూ తాగివస్తున్న భర్తను భార్య మందలిస్తుండ టంతో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో నాలుగు రోజుల క్రితం పిల్లలను బాబాయ్ రంగస్వామి సొంతూరైన అనంతపురం తీసుకువెళ్లాడు. కాగా రాత్రి 8గంటలకు మరో సారి మద్యం సేవించి ఇంటికి వచ్చిన చిరంజీవితో భార్య గొడవకు దిగింది. మాటామాటా పెరగడంతో ఆగ్రహంతో వసంత ఇంట్లోనుంచి వెళ్లిపోయింది. రెండు గంటల తర్వాత ఇంటికి వచ్చి చూడగా భర్త చీరతో ఉరేసుకుని వేలా డుతూ కనిపించాడు. స్థానికుల సహాయంతో అతడిని అపోలో ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సెంట్రమ్ బిల్డింగ్, 2వ అంతస్తు, గోకుల్ రోడ్ హుబ్బళ్లి-580030. టెలిఫోన్: 0836-2239410, ఇ-మెయిల్ :cb7261@canarabank.com

చర & స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9 నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద చర/ స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇ-వేలం తేది & సమయం: 29-05-2024న ఉ. 11.30 గం. నుండి మ.12.30 గం.వరకు (అమ్మకం పూర్తయ్యేంత వరకు ప్రతీది 10 నిమిషాల కాలవ్యవధిగల అపరిమిత పొడిగింపుతో), బయానా డిపాజిట్‌కు చివరి తేది: 28-05-2024న సా. 4.00 గం.వరకు

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, కెనరా బ్యాంక్, కలబురగి మెయిన్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి, **రుణగ్రహీత/హామీదారు (1) M/s. మానసాదేవి బేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్**, ఆఫీస్: 6-3-855/10/A, 4A, సమాజ్ పతిజీ అపార్ట్‌మెంట్స్, నీరజ్ పబ్లిక్ స్కూల్ లేన్ దగ్గర, గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాద్-500016, తెలంగాణ **మరియు హామీదారులు: 1) శ్రీ విష్ణు దత్‌గుప్తా, డైరెక్టర్, 2) శ్రీ అజయ్ కుమార్ అగర్వాల్, డైరెక్టర్, 3) శ్రీ విశేష్ గుప్తా, డైరెక్టర్, 4) శ్రీమతి కరుణ అగర్వాల్, డైరెక్టర్, 5) శ్రీమతి ఆషా గుప్తా నుండి కెనరాబ్యాంక్, స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బళ్లికు ఉన్న ప్రస్తుత బకాయి రూ. 6,75,30,624/- (ఆరు కోట్ల డెబ్బై ఐదు లక్షల ముప్పై వేల ఆరు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) ప్లస్ 01-04-2024 నుండి తదుపరి వడ్డీ మరియు వ్యయాలు/చార్జీలు రాబట్టుకొనుటకు ''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన'' 29-05-2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

చర మరియు స్థిర ఆస్తి వివరాలు మరియు పూర్తి వివరణ

16188.00 చ.మీటర్ల విస్తీర్ణం కలిగి, గ్రామం కేసరటగి హోబ్లి కసబ తాలూకా గుల్బర్గా జిల్లా గుల్బర్గా పరిధిలో నందూర్ కేసరటగి ఇండస్ట్రియల్ ఏరియాలో సర్వే నం. 61లో ప్లాట్ నం. 198/Aలో భూమి మరియు భవనం మొత్తం. **సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం. 198/B, పడమర: 18.00m వెడల్పు KIADB, ప్రతిపాదిత రోడ్ నం. 16, ఉత్తరం: ప్లాట్ నం. 211, దక్షిణం: 30 మీటర్ల వెడల్పు PWD రోడ్.**

రిజర్వు ధర: 398.00 లక్షలు | బయానా (EMD) : 39.80 లక్షలు

ఆస్తిపై బ్యాంకుకు తెలిసినంత వరకు ఎలాంటి తాకట్టు రుణభారాలు లేవు. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన **'ఇ-వేలం'** లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పనిరోజున కార్యాలయ వేళల్లో సంప్రదించండి: **చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బళ్లి, ఫోన్ నం.** (9480696809, 9874084535, 7903600526 & 9008223722)

గమనిక: A) 28-05-2024న సా. 4.00 గం.లోగా రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని ఆథరైజ్డ్ ఆఫీసర్, కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బళ్లి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా డిపాజిట్ చేయాలి లేదా **కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బళ్లి, A/c No. 209272434, IFSC కోడ్: CNRB0007261** ఖాతా జమకు RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డిపాజిట్ చేయాలి (**ఇంటర్ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ఆప్షన్ సెలెక్ట్ చేయండి**). B) **ఆస్తిని 02-05-2024 నుండి 22-05-2024 వరకు బ్యాంక్ పని రోజులలో పని వేళలలో అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో తనిఖీ చేసుకోవచ్చును.** C) బయానా మొత్తము చెల్లించిన తరువాత, కాగోరు బిడ్డర్లు స్వయంగా లేదా ఇ-మెయిల్ (cb7261@canarabank.com) ద్వారా కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్‌కు 28-05-2024న లేదా ఆలోగా సా॥ 5.00 గం.వరకు దిగువ డాక్యుమెంట్స్/వివరముల కాపీలు దాఖలు చేయవలెను : i) బయానా మొత్తము కొరకు డిమాండు డ్రాఫ్టు/పే ఆర్డర్- ఒకవేళ **RTGS/NEFT** ద్వారా చెల్లించినచో **UTR No.**తో దానికి చెందిన అక్నాలెడ్జిమెంట్ రశీదు. ii) PAN కార్డు, ID రుజువు మరియు చిరునామా రుజువు ఫోటో కాపీలు, అయినప్పటికీ విజయము పొందిన బిడ్డరు బిడ్ మొత్తంలో మిగులు 25%మును చెల్లించు సమయంలో బ్యాంకు వారికి ఈ డాక్యుమెంట్ల అసలును దాఖలు చేయవలెను. iii) బిడ్డర్ల పేరు, సంప్రదించు నెం., చిరునామా, **E-mail ID.** iv) బయానా ఆన్‌లైన్ ద్వారా వాపసు చేయుటకు బిడ్డరు **A/C** వివరములు.**D)** వేలం పైన తెలిపిన విధంగా రిజర్వు ధర వద్ద ప్రారంభమవుతుంది. **బిడ్డర్లు రూ. 10,000.00 గుణకాలలో తమ ఆఫర్లు పెంచుకోవచ్చును.** ''ఆన్‌లైన్'' వేలం ముగింపు సమయానికి అత్యధిక బిడ్ (రిజర్వు ధరకు పైన) దాఖలు చేసిన బిడ్డరు గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడతాడు. అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి గెలుపొందిన బిడ్డరు పేరున నిర్ధారించబడుతుంది. E) **వేలం ప్రదేశం: కెనరా బ్యాంక్, అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బళ్లి.**

తేది: 25-04-2024, ప్రదేశం: హైదరాబాద్ | **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.**

దొంగిలించిన సెల్‌ఫోన్లు సూడాన్‌కు

పట్టుబడ్డ అంతర్జాతీయ సెల్‌ఫోన్ దొంగల ముఠా

17 మంది అరెస్ట్, 703 సెల్‌ఫోన్లు స్వాధీనం

కేసు వివరాలు వెల్లడిస్తున్న నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి , ఇతర అధికారులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ): నడుచుకుంటూ వెళ్తున్న వారిని లక్ష్యంగా చేసు కొని మొబైల్స్‌ను దొంగిలిస్తూ, ఆ ఫోన్లను సూడాన్ దేశానికి తరలిస్తున్న స్థానిక దొంగలతో పాటు అంత ర్జాతీయ దొంగలను హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీ సులు అరెస్ట్ చేశారు. 17 మంది ముఠా సభ్యులతో పాటు వారి నుంచి 703 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివా స్‌రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను బషీర్‌బాగ్‌లోని ఓల్డ్ కమిష నరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్ల డించారు. తాడ్‌బన్‌కు చెందిన మహ్మద్ ముజమిల్ అలియాస్ ముజ్జు మండపాల డెకరేషన్ వర్క్ చేస్తుంటాడు. ఇతని స్నేహితుడు జహునా మకు చెందిన సయ్యద్ అబ్రార్ డ్రైవర్. ఇద్దరూ కలిసి విలాసవంత మైన జీవితాన్ని గడిపేందుకు ఎల్బీనగర్‌లో ఒక పల్సర్ బైక్‌ను దొంగి లించారు. బైక్‌పై రాత్రి వేళల్లో పలు ప్రాంతాల్లో తిరుగుతూ ఒంటరిగా నడుచుకుంటూ వెళ్లే వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు దొంగిలించారు. దొంగిలించిన ఫోన్లను మహ్మద్ సలీంకు అందజేస్తారు. ఈ ఫోన్లకు మంచి డిమాండ్ ఉండటంతో పఠాన్ రబ్బాని ఖాన్, మహ్మద్ అత్తార్, మహ్మద్ జకీర్, షేక్ అజార్, మహ్మద్ ఖాజా నజీముద్దీన్, సయ్యద్ లాయఖ్, షేక్ అజార్ మొహినుద్దీన్, మహ్మద్ షఫీ, యలమందారెడ్డి లతో ఒక గ్యాంగ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. అలాగే సూడాన్ దేశానికి చెందిన ఖలీద్ అదెనబాగి మహ్మద్ అల్బద్వి మాసబ్ ట్యాంకులో సెల్ ఫోన్ బిజెనెస్ చేస్తుండగా, అబదాలా అహ్మద్ ఉస్మాన్ బాబికర్ బట్టల వ్యాపారం చేస్తున్నాడు. అలాగే మరో ముగ్గురు సూడాన్ నుంచి విద్యార్థి వీసాపై ఇక్కడ చదువుకోవడానికి వచ్చారు. ఈ క్రమంలో అబిడ్స్ జగదీష్ మార్కెట్‌లో సూడాన్ దేశస్తులకు, ముజ్జు గ్యాంగ్‌తో పరిచయం ఏర్పడింది. దీంతో ముజ్జు గ్యాంగ్ ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో దొంగిలించిన సెల్‌ఫోన్లను సూడాన్ దేశస్తులకు విక్రయిస్తు న్నారు. ఇలా సెల్‌ఫోన్లు కొని సముద్ర మార్గంలో కంటైనర్లలో సూడాన్ దేశానికి తరలిస్తున్నారు. అక్కడ ఈ ఫోన్లను ఎక్కువ ధరలకు విక్రయి స్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ గ్యాంగ్‌ను పట్టుకున్నా మని సీపీ తెలిపారు. అరెస్టు అయిన 17 మందిలో 12 మంది హైద రాబాద్‌కు చెందిన వారు కాగా మిగతా ఐదుగురు సూడాన్ దేశానికి చెందిన వారని పేర్కొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్టు

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 26 : ఆన్‌లైన్‌లో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వ్యక్తిని కుల్సుంపురా పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ కృష్ణవేణి కథనం ప్రకారం.. కార్వాన్ బంజారావాడికి చెందిన అంబటి శ్రీకాంత్(36) ప్రైవేట్ ఉద్యోగి. కాగా సులువుగా డబ్బు సంపాదించా లనే ఆలోచనతో శుక్రవారం కోల్‌కతాలో జరుగుతున్న కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ మ్యాచ్ బెట్టింగ్‌ను ఆన్‌లైన్‌లో నిర్వ హిస్తున్నట్లు అందుకున్న సమాచారం మేరకు పోలీసులు శ్రీకాంత్ ఇంటికి చేరుకున్నారు. ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు.

పూర్తి స్థాయిలో శ్రీకాంత్‌ను విచారించిన అనంతరం క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నానని అంగీకరించడంతో అతడ్ని అదుపులోకి తీసుకు న్నారు. అతడి వద్ద నుంచి 22 వేల 900 నగదుతో పాటు ఒక ఎంఐ 11 ఎక్స్ మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంకు ఖాతాకు డబ్బు పంపిస్తానని మోసం

వెంగళరావునగర్, ఏప్రిల్ 26 : బ్యాంక్ ఖాతాకు డబ్బు క్రెడిట్ చేస్తానని బురిడీ కొట్టించిన ఘటన పై మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం... సనత్ నగర్‌కు చెందిన దాసరి సురేశ్ బాబు ఆఫీస్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 25న మధ్యాహ్నం అతడి అధికారి ఎన్.సత్యనారాయణతో కలిసి యూసుఫ్‌గూడ ఎస్‌బీఐ బ్యాంకు ఏటీ ఎంలో డబ్బు డిపాజిట్ చేయడానికి వెళ్లాడు. అతడి అధికారి సత్యనారాయణ కారులో ఉండగా..రూ.47 వేలు డిపాజిట్ చేయడా నికి ఏటీఎం రూమ్‌లోకి వెళ్లాడు. అదే సమ యంలో ఓ వ్యక్తి డబ్బు ఇస్తే.. ఆన్‌లైన్‌లో బదిలీ చేస్తానని నమ్మించాడు. దీంతో సురేశ్ తన అధికారి ఫోన్ నంబర్ చెప్పాడు. అనం తరం ఆ వ్యక్తి రూ.15 వేలు తీసుకుని..ఫోన్ పే ద్వారా డబ్బు పంపినట్టు స్క్రీన్ షాట్ చూపి వాట్సాప్ సందేశం పంపాడు. అనం తరం మరో రూ.5 వేలు తీసుకుని ఆన్‌లై న్‌లో పంపిస్తానంటూ మెల్లిగా అక్కడి నుంచి జారుకున్నాడు.

ఆన్‌లైన్ ఫోన్‌పే లో చూస్తే.. ఆ డబ్బు జమ కాలేదు. రూ.20 వేలతో ఉడాయించి నట్టు గ్రహించి బాధితుడు సురేశ్ బాబు పోలీ సులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మధు రానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెంపుడు కుక్కల దాడి.. ఇద్దరికి గాయాలు

యజమానులపై కేసు నమోదు

బంజారాహిల్స్, ఏప్రిల్ 26: రోడ్డు పై వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడిని పెంపుడు కుక్కలు కరువడంతో వాటి యజమానిపై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... రాజీవ్‌నగర్‌కు చెందిన ఎన్.పవ న్‌కుమార్ ఈ నెల 23న సాయంత్రం జూబ్లీ హిల్స్ రోడ్ నం.5లోని జవహర్‌నగర్ నుంచి ఇందిరానగర్ వైపు బైక్‌పై వెళ్తున్నాడు. హోండా బైక్ షోరూమ్ వద్దకు రాగానే రెండు పెంపుడు కుక్కలు ఒక్కసారిగా పవన్‌కు మార్‌ను కరిచాయి. ఇదే ప్రాంతంలో ఇటీ వల ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతు న్నాయని, పెంపుడు కుక్కలను సరిగా కట్టే యకుండా రోడ్లపైకి వదిలిపెట్టిన యజమాను లను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని శుక్రవారం బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఐపీసీ సెక్షన్ 289తో పాటు 66(ఎఫ్) ఆఫ్ సీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మరోచోట యువతిపై..

వెంగళరావునగర్, ఏప్రిల్ 26: పెంపుడు కుక్కను యువతిపైకి వదిలిన యజమాని పై మధురానగర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమో దైంది. పోలీసుల కథనం ప్రకారం.. ఏపీ పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం మేతుకుమల్లికి చెందిన రామలక్ష్మి(26) వెంగళరావునగర్‌లోని ఓ లేడీస్ హాస్టల్‌లో ఉంటూ సీఏ చదువుతోంది.రీడింగ్ రూంలో చదువుకుని రాత్రి 11.30 సమయంలో స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వస్తుం డగా వెంగళరావునగర్ కాలనీలో శాంతి స్వరూప అనే మహిళ తన పెంపుడు కుక్కను ఇంటి బయటకు వదిలింది.ఈ క్రమంలో కుక్క పరుగెత్తుకుంటూ వచ్చి రామలక్ష్మిని కరిచింది. కాగా, కుక్క యజమాని శాంతి స్వరూప చూస్తుండిపోయింది. బాధితురా లికి తీవ్ర రక్తస్రావం కావడంతో దవాఖా నలో చేర్పించారు. బాధితురాలి తండ్రి శ్రీని వాసరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బ్లాక్‌లో ఐపీఎల్ టికెట్లు

ఇద్దరు అరెస్ట్.. 100 టికెట్లు స్వాధీనం

సిటీబ్యూరో, ఏప్రిల్ 26 (నమస్తే తెలం గాణ): బ్లాక్‌లో ఐపీఎల్ టికెట్లు విక్రయిస్తున్న ఇద్దరిని నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. డీసీపీ రష్మిపెరుమాల్ కథనం ప్రకారం.. బెంగళూర్‌కు చెందిన చిత్తూరు రమణ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండగా... న్యాలకంటి సామ్యూల్ హైదరాబాద్‌లో డిజి టల్ మార్కెటింగ్ చేస్తున్నాడు. ఇద్దరికి క్రికెట్ అంటే ఇష్టం, సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ గ్రూప్‌లో స్నేహితులయ్యారు. గతంలో చిత్తూరు రమణ బెంగళూర్‌లో వన్డే క్రికెట్ మ్యాచ్ టికెట్లు బ్లాక్‌లో విక్రయిస్తుండగా చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. అయినా తన తీరు మార్చుకోలేదు. ఐపీఎల్ మ్యాచ్‌కు భారీ డిమాండ్ ఉండటంతో క్రికెట్ ప్రియులతో కలిసి వెయ్యి మందికిపైగా సభ్యులను చేర్చుతూ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో నకిలీ ఐడీలు, ఈ మెయిల్ అడ్రస్‌లు తయారు చేసి ఆన్‌లైన్ నుంచే భారీగా టికెట్లు కొనుగోలు చేశారు. తమ వద్ద క్రికెట్ ప్రియులకు సంబంధించిన వాట్సాప్ గ్రూప్ ఉండటంతో అందులో టికెట్లు ఉన్నా యంటూ బ్లాక్‌లో విక్రయిస్తున్నారు. కాని ఈ ఇద్దరు వివిధ ఐడీలతో భారీగా టికెట్లు కొను గోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. కాగా హైదరాబాద్‌లో గురువారం ఎస్ఆర్‌హెచ్, ఆర్‌సీబీ మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను గురు వారం బ్లాక్‌లో విక్రయిస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం రావడంతో ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 100 ఐపీఎల్ టికెట్లను స్వాధీనం చేసుకున్నారు.

లోక్‌సభ ఎన్నికలకు పటిష్ట భద్రత : సీపీ తరుణ్ జోషి

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 26: లోక్‌సభ ఎన్ని కల నామినేషన్ల ప్రక్రియ ముగిసిన నేప థ్యంలో క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లు పటిష్టం చేయాలని రాచకొండ పోలీస్ కమి షనర్ తరుణ్ జోషి పేర్కొన్నారు. నగరం లోని నాగోల్ శ్రేయ ఇంజినీరింగ్ కాలేజ్‌లో రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చే లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీ పీలు, ఇతర అధికారులతో పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఊర్వశి బార్ అండ్ రెస్టారెంట్ మూసివేత

బేగంపేట్ ఏప్రిల్ 26: సికింద్రాబాద్ బేగంపేట్‌లో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగు తున్న ఊర్వశి బార్ అండ్ రెస్టారెంట్‌ను గురువారం బేగంపేట్ పోలీసులు మూసివేయిం చారు. ఇటీవల బార్‌లో అమ్మాయిలతో అశ్లీల నృత్యాలు చేయిస్తుండగా పోలీసులు పట్టుకు న్నారు. 30 మంది అమ్మాయిలు, 60 మంది కస్టమర్స్‌ను పోలీసులు పటుకున్నారు. ఈ క్రమంలో బార్ యాజమాన్యంపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ఊర్వశి బార్‌పై కేసు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేసి, బార్‌ను మూసేశారు.

ఆహార ఉత్పత్తుల ముసుగులో.. ఔషధాల తయారీ

పలు ఫార్మా కంపెనీలపై డీసీఏ దాడులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ): ఆహార ఉత్ప త్తుల తయారీ ముసుగులో పలు రకాల ఔషధాలను తయారు చేస్తున్న రెండు వేర్వేరు ఫార్మా కంపెనీలపై డ్రగ్ కంట్రోల్ అడ్మిని స్ట్రేషన్ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో పలు రకాల ఔషధాలను సీజ్ చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, నాచా రంలో ఆహార ఉత్పత్తుల తయారీ కోసం అనుమతి తీసుకుని 'ఆ క్సిఫర్-ఎక్స్‌టి' అనే మాత్రలు తయారు చేస్తున్నారు. ఈ మాత్ర లను 'ఆర్గానిక్ ఫార్మా' అనే కంపెనీ పేరుతో మార్కెటింగ్ చేస్తు న్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు ఈనెల 25, 26న దాడులు జరిపి, డీసీఏ నుంచి అనుమతి లేకుండా ఆహార ఉత్పత్తుల తయారీ ముసుగులో తయారు చేస్తున్న ఆక్సిఫర్-ఎక్స్‌టీ మాత్రలను సీజ్ చేశారు. కాగా మరో కేసులో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఎస్ఎన్‌పురం, రోడ్ నం.10లో ఉన్న కెన్‌క్యూర్ ఫార్మాస్యూటికల్స్‌పై సిద్దిపేట జోన్‌కు చెందిన డీసీఏ అధికారులు దాడులు జరిపారు. డీసీఏ అనుమతి లేకుండా ఆహార ఉత్పత్తులు తయారీ ముసుగులో 'నురోవిస్-ఎస్‌సీ' మాత్రలు తయారు చేస్తున్నట్లు గుర్తించి వాటిని సీజ్ చేశారు. అంతే కాకుండా ఈ ఔషధాలను నాగోల్‌లోని తన్వి ఫార్మా మార్కెటింగ్ చేస్తున్నట్లు గుర్తించి, నోటీసులు జారీ చేశారు.

విస్తృతంగా తనిఖీలు

రూ.16.67కోట్ల నగదు స్వాధీనం

సిటీబ్యూరో, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్ని కల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఎన్‌ఫోర్స్ మెంట్ వింగ్ ఇప్పటి వరకు రూ.16.67కోట్ల నగదును సీజ్ చేసి నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్ తెలిపారు. రూ.7.34 కోట్ల విలువ గల ఇతర వస్తువులు, 21,338 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. 237మందిపై కేసులు నమోదు చేసి 235 మందిని అరెస్ట్ చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 484 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించారని, 320 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పేర్కొన్నారు. లైసెన్స్ గల 3019 ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు తెలిపారు. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ .48.22లక్షల నగదు, రూ 18.13 లక్షల విలువైన వస్తువులను పట్టుకొని సీజ్ చేసినట్లు చెప్పారు.

మరో చోట రూ.25లక్షలు..

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 26: ఎన్నికల నిబంధనల నేప థ్యంలో... సరైన పత్రాలు, ఆధారాలు చూపకుండా వాహనంలో తీసుకెళ్తున్న రూ.25లక్షల 50 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేపీహెచ్‌బీ కాలనీ పోలీసుల కథనం ప్రకారం... జేఎన్‌టీయూహెచ్ చౌరస్తాలో బాలానగర్ ఎస్‌వోటి టీం, కేపీహె చ్‌బీ కాలనీ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా... టీఎస్ 09 యూడీ 2154 వైటర్ పీఎస్ క్యాష్ లాజిస్టిక్స్ వాహనంలో రూ.25లక్షల 50 వేల నగదును గుర్తించారు. ఈ నగదుకు సంబంధించి సరైన పత్రాలు, ఆధారాలు చూపకపోవడంతో నగ దును స్వాధీనం చేసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు.

సికింద్రాబాద్‌లో రూ. 17.80 లక్షలు..

బేగంపేట్ ఏప్రిల్ 26: సికింద్రాబాద్ మార్కెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు చేస్తుండగా ఇద్దరు వ్యక్తుల నుంచి ఎలాంటి ధ్రువ పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.17లక్షల 80వేల నగదును పోలీసులు సీజ్ చేశారు. శుక్రవారం పోలీసులు ఆశాపాన్ షాపు ప్రాంతంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో కృష్ణ, సంతోష్ అనే ఇద్దరు ద్విచక్ర వాహనంపై రూ.17.80 లక్షల నగదును తీసుకెళ్తున్నారు. వారిని ఆపి తనిఖీ చేయగా నగదు లభించింది. జువెల్లరీ షాపునకు సంబంధించిన నగదు అని వారు తెలిపారు. వాటికి ఎలాంటి ఆధారాలు లేకపో వడంతో ఆ నగదును ఐటీ అధికారులకు అప్పగించనున్నామని పోలీసులు పేర్కొన్నారు.

హనుమాన్ టేక్డీ ప్రాంతంలో ..

అబిడ్స్, ఏప్రిల్ 26: ఎన్నికల నేపథ్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి పత్రాలు లేకుండా నగదు తరలిస్తున్న ఇద్దరి నుంచి అబిడ్స్ పోలీసులు 49లక్షల 75వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అబిడ్స్ పోలీసుల కథనం ప్రకారం.. ఎన్నికల నేప థ్యంలో శుక్రవారం సాయంత్రం హనుమాన్ టేక్డీ ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు ద్విచక్ర వాహనంపై 49లక్షల 75 వేల నగదును తరలిస్తున్నట్లు గుర్తించారు. నగదుకు సంబంధించిన వివరాలు అడిగితే సరైన సమాధానం చెప్పలేదు. దీంతో పోలీసులు నగదును స్వాధీనం చేసుకుని ఆదాయ పన్ను శాఖకు అందజేశారు.

ఫోన్‌ట్యాపింగ్ కేసులో బెయిల్ పిటిషన్ల తిరస్కరణ

నాంపల్లి కోర్టులు, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ) : ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రణీత్‌రావుతోపాటు భుజం గరావు, తిరుపతన్న, రాధాకిషన్‌రావు తరపున దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను తిరస్కరిస్తూ శుక్రవారం 1వ అదనపు జిల్లా జడ్జి రమాకాంత్‌రావు తీర్పు ప్రకటించారు. నిందితులకు బెయిల్ మంజూరు చేయవద్దని ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.సాంబశి వరెడ్డి, తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది రమాకాంత్‌రెడ్డి కోర్టుకు తెలిపిన వివరాలను ఏకీభవిస్తూ కోర్టు నిర్ణయం తీసు కుంది. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో బెయిల్ మంజూరు చేసినట్లైతే సాక్షులను, సాక్ష్యాధారాలని తారుమారు చేసే అవకాశ ముందని పీపీ చేసిన వాదనలను కోర్టు పరిగణనలోకి తీసుకుంది.

అన్నదమ్ముల మధ్య గొడవ..

అనుమానాస్పద స్థితిలో తమ్ముడి మృతి

బంజారాహిల్స్, ఏప్రిల్ 26: అన్నదమ్ముల మధ్య చోటుచేసు కున్న గొడవలో జరిగిన తోపులాటలో తమ్ముడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కొడంగల్ సమీపంలోని దామరగిద్ద మండలం లోకుర్తి గ్రామానికి చెందిన కుర్వ శాంతయ్య దినసరి కూలీగా పనిచేస్తూ భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలతో కలిసి జూబ్లీహిల్స్ రోడ్ నం.51 గురుబ్రహ్మనగర్‌లో ఉంటున్నాడు. ఇటీవల భార్య , పిల్లలు ఊరికి వెళ్లారు. కాగా శాంత య్య తన తండ్రి దేవేందరప్పతో కలిసి నాలుగు రోజుల క్రితం షేక్ పేట్ దర్గా వద్ద కల్లు దుకాణానికి వెళ్లాడు. అక్కడ ఇద్దరు కళ్లు తాగారు. మత్తులో తండ్రిని అక్కడే వదిలేసి శాంతయ్య వచ్చేశాడు. దీంతో తండ్రి దేవేందరప్ప తప్పిపోయాడు. రెండు రోజుల క్రితం అతడి ఆచూకీ లభ్యమైంది. ఇదే విషయంలో అన్న.. చిన్న మాణి క్యం, శాంతయ్య మధ్య శుక్రవారం మధ్యాహ్నం గొడవ చోటుచే సుకుంది. మద్యం మత్తులో ఉన్న శాంతయ్య, చిన్న మాణిక్యం మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో శాంతయ్య కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. సోదరుడు మాణిక్యంతో పాటు బస్తీవా సులు అతడిని అపోలో ఆస్పత్రికి తరలించగా వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని సొంతూరుకు తీసు కెళ్లారు. కాగా శాంతయ్య మృతిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో పాటు పోలీసులకు సమాచారం ఇవ్వకుండా మృతదేహాన్ని రహస్యంగా తరలించారు. దీంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★**మీ బంగారం బ్యాంకుల్లోగానీ,** మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

PACKERS & MOVERS

★**Sri Sai Packers & Movers Local and all over India,** Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328125

PEST CONTROL

★**చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ** కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

★**ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK** 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-328116

OLD AGE HOME

★**వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్** బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

TOURS & TRAVELS

★**మహదేవ టూర్స్: చార్‌దామ్ యాత్ర 26 మే,** దోదామ్ యాత్ర 10 మే, అమర్‌నాథ్ + నవదేవి యాత్ర 2 జులై, అమరనాథ్ + వైష్ణవి 7 జులై, ముక్తినాథ్ యాత్ర 11 జూన్ @ 9908844377. NT-311980

★**29/4, 5/5 రామేశ్వరం, అరుణాచలం 22 యా॥** *18/5, 8 జ్యోతి, 4 ద్వారకలు, సముద్రంలో శివ లింగాలు. *26/6 చార్‌ధామ్ బద్రీ, కేదార్ 14రో॥ *7/9 కాశి, నేపాల్, ముక్తినాథ్ *25/1/2025 గిరిజాదేవి, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య. భాస్కరరావు 9848486847 NT-327893

PLOT FOR SALE

★**శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP** లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

PLOT FOR SALE

★**బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL** 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥ కే॥ 4,000/- మాత్రమే. స్వా॥రి॥: 9032677876. NT-320389

HOUSE FOR SALE

★**G+1 Independent House 110** Sq.Yds, G+2 BHK, 1st Floor 3 Rental Portion @ Subash Nagar, Jeedmetla, Suchitra. Cont: 6300279640. NT-311894

★**పఠాన్ చెరువు దగ్గర ఇంద్రేశంలో 144** చ॥గ॥లో రెడీ టూ ఆక్యుపై, 2BHK ఇండిపెండెంట్, కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు (ఖరీదు 92 లక్షలు). 9390024158, 9381562113. NT-328317

FARM PLOTS FOR SALE

★**GBR గ్రూప్ వారి అద్భుతమైన** ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

HOUSE FOR SALE OR RENT

★**Independent House for** Sale and Rent with All Eminities at Banjara Hills. Contact: 9000755155, 7013188948. NT-327876

REAL ESTATE LAND WANTED

★**HMDA/ DTCP Approved Layouts కావలెను.** Lands 10 నుండి 50 Acres వరకు. హైదరాబాదు లోపల మార్కెటింగ్ కొరకు మేము తీసుకుంటాము. Immediatly కావలెను. Ph: 8523044468, 7995322122. NT-339485

FLAT FOR SALE

★**Jeedimetla, TSIIC Colony,** 2 & 3BHK, 1000-1550Sft, GYM, Function Hall,Play Area,Ready 2 Occupy 9989225665, 8790738313. NT-311896

COMMERCIAL FOR SALE

★**Commercial 1st Floor Abids 3528 Sft.** Attached Men/Women Rest rooms. Most Suitable for BPO. Chance Deal. Rs.5,299/ Sft. clr Title. no dedicated parking. 9948350002 NT-328338

WANTED

★**Drivers, Ayahs, Sisters, DMOs,** Gynec, Specialists Sreedhar Kidney ivf Polyclinics, Mehidipatnam Gachibowli. Ph: 9000031893, 9059343005, 9848030473 NT-311893

WANTED

★**ప్రముఖ రియల్ ఎస్టేట్** కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్ /ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

★**ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు** మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117

★**పేరుపొందిన మా సంస్థ శివశక్తి సోప్ వర్క్,** షాద్‌నగర్, ఉత్పత్తులు బట్టల సబ్బులు మరియు వాషింగ్ పౌడర్ మార్కెటింగ్ చేయడానికి సేల్స్ రిప్రెసెంటేటివ్స్ కావలెను. ముఖ్యంగా FMGC మార్కెటింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత. ఫోన్: 9440626011. NT-816

★**డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్** ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★**ACCOUNTANTS/ Assistants, Graduates/ CA Articles** with Exp in Tally, GST, Income Tax. M/F Salary 10-25k. Murthy & Sastry Narayanaguda Metro Pillar B-1176, Hyd. telikepalli2001@rediffmail.com. Ph: 9396549089 NT-327805

JOBS

★**ప్రముఖ సెక్యూరిటీ కంపెనీ LB నగర్ కొరకు కంప్యూటర్** వచ్చిన ఆఫీసు అసిస్టెంట్ (ఆడ/మగ), అనుభవం కలిగిన ఆపరేషన్స్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్స్, అనుభవం కల హౌస్ కీపింగ్ సూపర్ వైజర్స్ కావలెను. మంచి జీతము. సంప్ర: 9493764250. NT-339489

CHANGE OF NAME

★**I, Anusha Ajay W/o Ajay** T.G have changed my name to Anusha Jagadeesh as per affidavit dated 02.04.2024. NT-00562

★**I, Kota Santu S/o. Kota Ramarao** Age: 28yrs, R/o. H.No. 5-5-35/332/190, AVB Puram, Nr. Shivalayam Temple, Kukatpally, Hyd - 500072, Medchal - Malkajgiri Dist., TS hereby declare that My Minor Son Name Wrongly Mentioned as KOTA PRANEETH in his Birth Certificate. Now I intend to Change my son Name As KOTA CHARAN as per Astrology. NT-311787

CHANGE OF NAME

★**I, RANJIT B PUROHIT, S/o. BALWANTRAJ U** PUROHIT, R/o.H.No.4-8-408,1St Floor, Jambagh, Behind Ram Mandir, GowliGuda, Hyderabad-500012, Telangana, changed my name as RANJIT RAJPUROHIT NT-311836

★**I, BALWANTRAJ U PUROHIT S/o.** UKCHANDRA JI, R/o. Rewatra, Jalor, Rajasthan 343001, Changed my name as BALWANT RAJ NT-311836

★**I, NARSING TIWARI, S/o. BANSILAL TIWARI,** R/o. H.No.15-2-204, Maharaj Gunj, Nampally, Hyderabad-500012, Telangana, changed my name as NARSHING DAS TIWARI NT-311836

★**I, PRASANT KUMAR NAYAK S/o. Late Bhagavan** nayak R/o 3-6-375/301, Flat No. 301, Sai Kiran Apartments Street No. 2, Himayathnagar, Hyderabad-29, TS. Changed my name as PRASANTA KUMAR NAYAK NT-328337

★**I, ARSID GURUDEEP** S/o ARSID LAXMAN RAO R/o H.No: 10-67, JAYA SURYA PATNAM COLONY, NADERGUL, BALAPUR, RANGA REDDY DISTRICT, T.S-501510. I HAVE CHANGE MY NAME FROM A **GURUDEEP** TO **ARSID GURUDEEP** S/o ARSID LAXMAN RAO FOR ALL PURPOSES. NT-340435

★**I, THALLA SATYANARAYANA** S/o THALLA MUTYALU R/o H.No: 2- 98/1, FLAT No 102, ABHITEJA ENCLAVE APTS, SAI NAGAR COLONY, CHAITANYAPURI, RANGA REDDY DISTRICT, T.S-500060. I HAVE CHANGE MY NAME FROM **THALLA SATYANARAYANA** TO **THALLA SATYANARAYANA GOUD** S/o THALLA MUTYALU FOR ALL PURPOSES. NT-340435

LOST

★**I, MEKALA SANTOSH KUMAR, S/o. MEKALA** GOPALA KRISHNA, R/o. H.No.8-4-83/33/1, Uday Nagar Colony, Karmanghat, Saroornagar, R.R-Dist, Telangana-500079, Lost My Passport, bearing No.L6320349, while taking Xerox near Saibaba Temple Dilsukhnagar, on 31-03-2024, if anyone found please cont.8008497983 NT-311838

★**I, Akanaksha Tripathi work** in G.S.I, Hyderabad has lost my govt ID card no 130776. If found Call 7839313698 NT-97208

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205